నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 3 నవంబర్ 2023 FRIDAY, NOVEMBER 3, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు PAGES : 12


## నా జీవితం మీకే అంకితం

నన్ను నియోజకవర్గ ప్రజలు అనేకసార్లు గెలిపించారు. మరోసారి మీ బిడ్డగా మీ ముందుకొచ్చా. ఈసారి కూడా ఆశీర్వదిస్తే నా జీవితం మొత్తం నియోజకవర్గ ప్రజలకే అంకితం చేస్తా. పేద కుటుంబంలో పుట్టిన నాకు రాజకీయ అవకాశం కేసీఆర్ ఇస్తే.. ఈ నియోజకవర్గ ప్రజలు నన్ను అంచలంచెలుగా ఎత్తుకు ఎదిగేలా చేశారు. పేదింటి బిడ్డగా నాకు అందరి కష్టాలు తెలుసు. అన్ని వర్గాలను సమదృష్టితో చూస్తూ.. సీఎం సహకారంతో వందలాది కోట్లు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నా.

**- ధర్మపురి ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్**



..వివరాలు 2లో

# ధర్మపురి అంతటికీ ఒకేసారి దళితబంధు



## కొప్పుల ఈశ్వర్‌ను 75వేల మెజార్టీతో గెలిపించండి

### హుజూరాబాద్ తరహాలో నియోజకవర్గం మొత్తం వర్తింపజేస్తాం

- ధర్మపురి నాడు ఎలా ఉన్నదో.. ఇప్పుడెలా ఉన్నదో పోల్చిచూడండి
- 40వేల ఎకరాల సాగు భూమి 1.30 లక్షల ఎకరాలకు చేరింది
- గత పాలకులకు గోదారి పుష్కరాలు నిర్వహించాలన్న సోయే లేదు
- స్వరాష్ట్రంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నం
- నృసింహ క్షేత్ర అభివృద్ధికి ₹100 కోట్లు ఇచ్చాం.. అవసరమైతే మరిన్ని నిధులిస్తాం
- ప్రజలారా ఆలోచించి ఓటు వేయాలి
- ధర్మపురి ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

..వివరాలు 2లో





ధర్మపురి: ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం, అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

'వచ్చే ఎన్నికల్లో ధర్మపురి ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను 75వేల మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గంలోని దళిత కుటుంబాలన్నింటికీ ఒకేసారి దళితబంధు ఇస్తం. హుజూరాబాద్‌లో ఇచ్చినమాదిరిగా ప్రతి దళిత కుటుంబానికి ఒకేసారి పథకాన్ని వర్తింపజేసి తీరుతం. మీ ఎమ్మెల్యే ఈశ్వర్ చాలా మృదు స్వభావి, సౌమ్యుడు, కార్మిక రంగం నుంచి వచ్చిండు. పట్టుబట్టి నిధులు తెచ్చుకొని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకున్నడు. కొప్పుల ఎమ్మెల్యే కాక ముందు ధర్మపురి ఎలా ఉండేది? నేడు ఎలా ఉన్నదో పోల్చిచూడండి. ఈశ్వర్‌ను ఆశీర్వదించి, మరొకసారి అసెంబ్లీకి పంపాలి' అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ధర్మపురిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరై, అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగించారు. నాటి సమైక్య పాలనలో అనుభవించిన కష్టాలను, నేటి స్వరాష్ట్ర పాలనలో సాధించిన విజయాలను వివరించారు. గత పాలకులకు ధర్మపురిలో గోదావరి పుష్కరాలు నిర్వహించాలన్న సోయే లేదని మండిపడ్డ ఆయన, స్వరాష్ట్రంలో ఘనంగా నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. నృసింహ క్షేత్ర అభివృద్ధికి ₹100 కోట్లు ఇచ్చామని, అవసరమైతే మరిన్ని నిధులిస్తామని చెప్పారు. **- కరీంనగర్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి), జగిత్యాల, (నమస్తే తెలంగాణ)**

## దద్దరిల్లిన ధర్మపురి

సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్

..మధ్యపేజీలో

## నేడు కోరుట్లకు అధినేత కేసీఆర్

..11లో

- ప్రజా ఆశీర్వాద సభకు రాక
- పెద్దగుండు వద్ద 12 ఎకరాల స్థలంలో ఏర్పాట్లు
- చిన్నా, పెద్దా తరలిరావాలి : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

## సంక్షేమ పథకాలను వివరించండి

- విద్యార్థి, యువజన ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- వేములవాడలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం

..9లో



వేములవాడ పట్టణంలో కౌన్సిలర్లు, ముఖ్య నాయకులతో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

## నేటి నుంచే నామినేషన్ల పర్వం

- ఉదయం 11గంటల నుంచే ప్రక్రియ షురూ • ఈ నెల 10 వరకు ప్రతి రోజూ మధ్యాహ్నం 3గంటల దాకా స్వీకరణ • 13న స్క్రూటినీ.. 15న ఉపసంహరణ
- నవంబర్ 30న పోలింగ్.. డిసెంబర్ 3న కౌంటింగ్ • నియోజకవర్గాల వారీగా దాఖలుకు ఏర్పాట్లు • అంతా సిద్ధం చేసిన ఎన్నికల అధికారులు
- ఉమ్మడి జిల్లాలోని 13 చోట్ల ఆర్‌వో కార్యాలయాలు
- ప్రతి చోటా 144 సెక్షన్ అమలు

..వివరాలు 11లో